# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ

## (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)

## గాయత్రి విద్యా ప్రశస్తి పథకం

## Gayathri Scheme for Academic Excellence (GS-AE)



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ (APBWC) రాష్ట్రం లోని బ్రాహ్మణ విద్యార్థుల కోసం 2019-20 సంవత్సరానికి "గాయత్రి విద్యా ప్రశస్తి పథకం"(GS-AE) ను ప్రవేశ పెట్టినది. ఈ పథకం క్రింద పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో చదువుతున్న కోర్సులో సర్వ ప్రధములు (toppers) గా నిలిచిన వారికి నిర్దిష్ట ప్రక్రియ ననుసరించి నిర్ధారిత మొత్తాన్ని ప్రోత్సాహకంగా అందించడం జరుగుతుంది.

2018-19 విద్యా సంవత్సరంలో ఎస్.ఎస్.సి. / ఇంటర్మీడియట్ లేక తత్సమానం/ గ్రాడ్యుయేషన్ / వృత్తి విద్యా కోర్సు లో విశిష్ట ప్రతిభ కనబరిచినందుకై, గుర్తింపు పొంది మరియు పేరుగాంచిన పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో టాపర్ గా వచ్చిన వారికి గుర్తింపు నివ్వటం.

ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలలో ఎస్.ఎస్.సి./ ఇంటర్మీడియట్ లేక తత్సమానం/ గ్రాడ్యుయేషన్/ వృత్తి విద్యా కోర్సు లో 2018-19 విద్యా సంవత్సరంలో గుర్తింపు పొంది మరియు పేరుగాంచిన పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లోని టాపర్ కి ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హతలు:**

- విద్యార్థి మరియు అతని తల్లిదండ్రులు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారై, ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.
- 2018-19 విద్యా సంవత్సరంలో ఆ కోర్సు చివరి సంవత్సరంలో (రెగ్యులర్) పూర్తి కాలపు విద్యార్థిగా వుండి తీరాలి.
- 2018-19 విద్యా సంవత్సరంలో పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో (ఎస్.ఎస్.సి. / ఇంటర్మీడియట్ లేక తత్సమానం/ గ్రాడ్యుయేషన్ / వృత్తి విద్యా కోర్సు చివరలో) ఆ కోర్సులో టాపర్ (topper) అయి వుండాలి.

    - ఎస్.ఎస్.సి/ ఇంటర్మీడియట్ లేక తత్సమానం మరియు గ్రాడ్యుయేషన్ లో టాపర్ అయిన వారు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే ఆ కోర్సును పూర్తి చేసి వుండాలి. అయితే వృత్తి విద్యా కోర్సు లో టాపర్ లు భారత దేశంలో ఎక్కడైనా ఆ కోర్సును పూర్తి చేసి వుండ వచ్చును. కాని వారి తల్లిదండ్రులు మాత్రం ఆంధ్ర ప్రదేశ్ లోనే నివసిస్తూ వుండాలి.
- విద్యార్థి/విద్యార్థిని ఇదే ప్రయోజనం కోసం ప్రభుత్వంలోని మరియే ఇతర పథకం క్రింద గాని ఎలాంటి సొమ్ము ప్రయోజనంగా పొంది వుండరాదు.

**దరఖాస్తు చేసుకునే విధానం:**

- అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను నిర్ణీత నమూనాలో బ్రాహ్మణ సంక్షేమ సంస్థ పోర్టలు www.andhrabrahmin.ap.gov.in ద్వారా ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి.
- దరఖాస్తులో నింపిన వివరాలు మీసేవ మరియు ప్రజా సాధికార సర్వేలో ఇచ్చిన వివరాలతో సరిపోల్చ బడును.
- దరఖాస్తుదారులు ఆన్ లైనులో దరఖాస్తు నింపే ముందు ఈ క్రింద చూపిన పత్రాలు తమ దగ్గర సిద్ధంగా వుంచుకోవాలి.
    - విద్యార్థి మరియు తండ్రి/సంరక్షకుని యొక్క ఆంధ్ర ప్రదేశ్ చిరునామా వున్న ఆధార్ కార్డులు.
    - మీ-సేవ చే కులము, నివాసము మరియు పుట్టిన తేదీ నిర్ధారిస్తూ జారీ చేయబడిన సమగ్ర (Integrated) ధృవ పత్రం నెంబరు.
- దరఖాస్తుదారులు స్కాన్ చేసిన ఈ క్రింది డాక్యుమెంట్ల ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 1 MB సైజు pdf) అప్ లోడ్ చేయాలి :
    - విద్యార్థి 2018-19 విద్యా సంవత్సరంలో సంబంధిత కోర్సులో తమ పాఠశాల / కళాశాల/ ఇన్ స్టిట్యూట్ లో టాపర్ గా నిలిచినట్లు ధృవీకరిస్తూ సదరు పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ అధిపతి జారీ చేసిన ధృవ పత్రం.
    - ఆంధ్రాబ్యాంకు లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలోని పొదుపు ఖాతా పాస్ పుస్తకం కాపీ (దరఖాస్తుదారుని పేరు మీదనే ఖాతా వుండటం తప్పనిసరి)

**ఎంపిక విధానం:**

- దరఖాస్తుల పరిశీలన, అంతిమ ఎంపికను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క రాష్ట్ర స్థాయి ఎంపిక కమిటీ (SLSC) చేస్తుంది
- క్రింద పట్టికలో సూచించిన విధంగా నగదు మొత్తం అర్హులైన దరఖాస్తుదారుల పొదుపు ఖాతాలకు బదిలీ చేయబడుతుంది:

| **కోర్సు** | **నగదు మొత్తం** |
|---|---|
| ఎస్.ఎస్.సి. (10వ తరగతి) | రూ. 7,500/- |
| ఇంటర్మీడియట్ లేక తత్సమానం (Polytechnic, ITI, మొ.) (చివరి సంవత్సరం) | రూ. 10,000/- |
| గ్రాడ్యుయేషన్ (చివరి సంవత్సరం) | రూ. 15,000/- |
| వృత్తివిద్యా కోర్సు (B.Tech, MBBS, మొ.) (చివరి సంవత్సరం) | రూ. 20,000/- |

- దరఖాస్తుదారులు తమ దరఖాస్తులో పొందుపరచిన ఏదేని సమాచారం తప్పని నిర్ధారించబడినచో మంజూరు చేసిన ప్రయోజనాన్ని రద్దు చేస్తూ బట్వాడా చేసిన సొమ్మును తిరిగి వసూలు చేసే అధికారం ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ కు గలదు.

* * *

## గాయత్రి విద్యా ప్రశస్తి పథకం

## తరచు గా అడిగే ప్రశ్నలు

**1. ఈ పథకం క్రింద ప్రయోజనం కోసం ఎవరు దరఖాస్తు చేసుకొన వచ్చును?**

జ. ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలలో గుర్తింపు పొంది మరియు పేరుగాంచిన పాఠశాల / కళాశాల / ఇన్ స్టిట్యూట్ లో తాను చదువుతున్న కోర్సులో 2018-19 విద్యా సంవత్సరంలో సర్వ ప్రథములు (topper) గా నిలిచిన పథకం మార్గదర్శకాలలో సూచించిన అర్హత గల బ్రాహ్మణ విద్యార్థులు ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకొన వచ్చును.

**2. మా స్కూలు/కాలేజీ/విద్యా సంస్థలో నేను చదువుతున్న తరగతి/కోర్సులో బ్రాహ్మణ కులమునకు చెందిన విద్యార్థులలో టాపర్ ని. కాని కోర్సు మొత్తానికి టాపర్ కాను. నేను దరఖాస్తు చేసుకొన వచ్చునా?**

జ. లేదు. ఈ పథకము కులముతో సంబంధము లేకుండా విద్యా సంస్థ మొత్తం మీద టాపర్ గా నిలచిన బ్రాహ్మణ విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉద్దేశించినది. స్కూలు/కాలేజీ/విద్యా సంస్థలో కోర్సులో టాపర్ అయినట్లయితే దరఖాస్తు చేసుకొన వచ్చును.

**3. నేను టాపర్ అని తెలియ చేయటానికి ఎటువంటి సర్టిఫికేటు దాఖలు చేయాలి?**

జ. అ) స్కూలు/కాలేజీ/విద్యా సంస్థ లెటర్ హెడ్ మీద విద్యార్థి తను చదువుతున్న కోర్సు మొత్తానికి టాపర్ గా నిలచిన విషయాన్ని నీటుగా టైపు చేసి ఇచ్చిన సర్టిఫికేటును స్కాన్ చేసి అప్లోడ్ చేయాలి.

ఆ) విద్యార్థి ఒక వేళ తను చదువుతున్న విద్యా సంస్థలో తన కోర్సులోని ఒకే మార్కులు పొంది టాప్ ర్యాంకు పంచుకుంటున్న టాపర్లలో ఒకరైనా దరఖాస్తు చేసుకొనవచ్చును. అయితే, ఈ విధంగా సర్టిఫికేటు అప్లోడ్ చేయాలి. ఉదాహరణకి 10 వ తరగతిలో 10/10 పాయింట్లు వచ్చిన ఒకరి కంటే ఎక్కువ వున్న విద్యార్థులలో నీవూ ఒకరివి అయినట్లయితే నిన్ను కూడా టాపర్ గా పరిగణించడం జరుగుతుంది.

**4. నా ఫలితాలు ఇంకా ప్రకటించలేదు. ఫలితాలు రాక ముందే నేను దరఖాసు చేసుకొన వచ్చునా?**

జ. లేదు. ప్రకటించిన ఫలితాల ప్రకారం టాపర్ గా నిలచిన విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి.

**5. నేను నా కోర్సును దూర విద్యా విధానం/కరస్పాన్డెన్సు కోర్సు ద్వారా పూర్తి చేసాను. నేను నా కోర్సులో టాపర్ ని. నాకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉందా?**

జ. లేదు. ఎవరైతే విద్యా సంస్థలలో రెగ్యులర్ విద్యార్థిగా పూర్తికాలపు కోర్సు చదివి, ఆ కోర్సులో టాపర్ గా నిలుస్తారో అట్టి వారే ఈ పథకం క్రింద ప్రయోజనం పొందటానికి అర్హులు.